బలమైన చదవుకు..రాగిజావ

జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం రాగిజావ పంపిణీ కార్యక్రమం జరిగింది. అధికారులు, నాయకులు పాల్గొని విద్యార్థులకు రాగిజావ అందజేసి, దాని పోషక విశిష్టతను వివరించారు.

చెరుకుపల్లి: రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్, ఆరుంబాక సర్పంచ్ కామినేని కోటేశ్వర రావు పులిగడ్డవారిపాలెం ఎంపీపీ పాఠశాలలో ఎంపీటీసీ రావూరి సునిత, గ్రామ పెద్దలతో కలిసి ఆయన రాగి జావ పంపిణీ చేశారు. చెరుకుపల్లి జెడ్పీ హై స్కూల్లో హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులతో కలసి ఎంఈఓ నవీన్ కుమార్ రాగిజావ పంపిణీ చేశారు, గుళ్లపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

● **నగరం:** స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య రాగి జావ పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మాన్యం నాగమణి, ఎంఈఓ కొలసాని హరిబాబు, సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

● **భట్టిప్రోలు:** సూరేపల్లి పంచాయతీ పరిధిలోని తాతావారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు విద్యార్థులకు రాగి జావ అందజేశారు. హెచ్ఎం డొక్కు నాగలక్ష్మి, నాయకుడు పడమట సాయి పాల్గొన్నారు. వెల్లటూరులో ఎస్ఎంసీ చైర్మన్ మేరుగ చలంబాబు, హెచ్ఎం రోజారమణి.. పెదపులివర్రు, వెల్లటూరు జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి, ఎంపీటీసీ నన్నెపాముల చంటి, దారావత్ కుమారిభాయి, వాకా వెంకట నారాయణ, సర్పంచులు చౌటూరి లక్ష్మి, వేములపల్లి వెంకటేశ్వరరావు, గుమ్మడి శంకరరావు, హెచ్ఎంలు ఎస్కే మహబూబ్ బాషా, కనపర్తి నిరీక్షణరావు, ఉలవలపూడి సురేష్‌బాబు పాల్గొని, రాగిజావ పంపిణీ చేశారు. రాగిజావ పంపిణీలో భాగంగా భట్టిప్రోలు టీఎంరావు హై స్కూల్ విద్యార్థులకు రూ.10 వేలు వ్యయం చేసే 200 గ్లాసులను గ్రామానికి చెందిన బట్టు వెంకటేశ్వరరావు కుమారులు అందజేశారు. ఉప సర్పంచ్ బూర్లె రామప్రసాద్, నాయకులు బండారు శ్రీనివాసరావు, హెచ్ఎం సి.రామకోటేశ్వరరావు, కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు పాల్గొన్నారు.



వేమూరులో.. ఎంపీపీ రాగిజావ పంపిణీ

● **నిజాంపట్నం:** నిజాంపట్నం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంపీ మోపిదేవి సోదరుడు మోపిదేవి హరనాథబాబు విద్యార్థులకు రాగి జావను అందించారు. జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీటీసీ నాజర్‌ఖాన్ పాల్గొన్నారు. అడవులదీవి పాఠశాలలో హెచ్ఎం మాచర్ల మోహన్‌రావు, సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు విద్యార్థులకు రాగిజావనందించారు. పాఠశాల కమిటీ చైర్మన్ యార్లగడ్డ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **పిట్టువారిపాలెం(పిట్టలవానిపాలెం):** పిట్టువారిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ టి.నాంచారమ్మ, చందోలు సర్పంచ్ గౌరీదేవి విజయకుమారి మునీర్ రాగిజావ పంపిణీ చేశారు. హెచ్ఎం నరసింహారెడ్డి పాల్గొన్నారు.

● **వేమూరు:** వరహాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ యల్లమాటి మోహన్ విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనపాల రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

● **కర్లపాలెం:** గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ కాగిత మోజెస్ పర్యవేక్షణలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమం జరిగింది. కర్లపాలెం జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి రాగిజావను విద్యార్థులకు అందజేశారు. గ్రామ సర్పంచ్ దేవరకొండ అంకమ్మ, పాఠశాల హెచ్ఎం డి.లక్ష్మిసామ్రాజ్యం, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ పి.రజని, వార్డు మెంబర్ నాగరాజురెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

● **రేపల్లె:** మున్సిపల్ హై స్కూలులో మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీవిశ్వనాథ గుప్త విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. హెచ్ఎం శ్రీదేవి, కమిషనర్ విజయసారథి, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వచ్ఛ సేవలకు.. ఉగాది పురస్కారాలు

బాపట్ల అర్బన్: జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన వారికి ఉమ్మడి గుంటూరు జిల్లా జిల్లా పరిషత్ వేదికగా జెడ్పీ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా ఉగాది పురస్కారాలను మంగళవారం అందజేశారు. బొలిమేర అనిల్ కుమార్ ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు.

భట్టిప్రోలుకు ఐదు అవార్డులు

భట్టిప్రోలు: మండలంలోని ఆళ్లమూడి పంచాయతీకి-3, కోనేటిపురం పంచాయతీకి-2 అవార్డులు దక్కాయి. కోనేటిపురం పంచాయతీకి రూ.17 వేలు వ్యయం చేసే వేయింగ్, బేలింగ్ యంత్రాలను జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జెడ్పీ సీఈఓ జె.మోహన్‌రావు పంచాయతీ కార్యదర్శి అడిగోపుల చిన వెంకటేష్‌బాబు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన ఈఓపీఆర్డీ సీహెచ్ శేఖర్, ఆళ్లమూడి సర్పంచ్ పెద్దిశెట్టి రాంబాబు, కార్యదర్శి పి.ప్రదీప్ కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ విజయసారథి, క్లాప్ మిత్ర ఎస్.వెంకటేశ్వరరావు, వలంటీర్ ఎస్.ప్రసాద్‌కు అవార్డులు ప్రదానం చేశారు.

కర్లపాలెం అధికారులకు అవార్డులు..

కర్లపాలెం: ఎంపీడీఓ ఎలీషాబాబుతో పాటు పలువురికి ఉత్తమ సేవా అవార్డులు లభించాయి. కర్లపాలెం పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, దమ్మనవారిపాలెం సర్పంచ్ గురవుసాల వెంకటేశ్వరమ్మ, పాతనందాయపాలెం సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఎన్.ప్రదీప్, పేరలిపాడు పంచాయతీ క్లాప్ మిత్ర జె.రత్నదాస్, పేరలిపాడు గ్రామ వలంటీర్ పి.సాల్మన్‌కు జిల్లా పరిషత్ చైర్మన్ హెనీ క్రిస్టినా అవార్డులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు.

చెరుకుపల్లి అధికారులకు..

చెరుకుపల్లి: జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణలో ఉత్తమ సేవలకు.. ఎంపీడీఓ బాదినేడి శ్రీనివాసరావు, తుమ్మలపాలెం సర్పంచ్ చీరాల చెంచుదేవి, ఇన్‌చార్జి ఈఓ పీఆర్డీ గొలకారం మురళీకృష్ణ, నడింపల్లి ఇంజినీరింగ్ అసిస్టెంట్ జి.సునీల్ కుమార్, చెరుకుపల్లి హరిత రాయబారి కొత్రా నాంచారయ్య, ఆరేపల్లి గ్రామ వలంటీర్ ఎస్.బ్రహ్మారెడ్డి.. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా చేతుల మీదుగా ఉగాది పురస్కారాలు అందుకున్నారు. ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ ఎంపీడీఓ కార్యాలయంలో వారిని అభినందించారు.

భవిత సెంటర్‌లో 'డౌన్ సిండ్రోమ్' డే

అద్దేపల్లి(భట్టిప్రోలు): భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని నాన్ భవిత సెంటర్‌లో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కె.బుజ్జిబాబు, ఎ.సుశాంక్‌లను సత్కరించారు. డౌన్ సిండ్రోమ్ అనే స్థితిని 1806లో బ్రిటీష్ వైద్యులు జాన్ లాంగ్డన్ డౌన్ ధృవీకరించారని ఐఈడీ టీచర్లు డి.మేరీ ఇవాంజలిన్, కె.రత్నాకర్ తెలిపారు. డౌన్ సిండ్రోమ్ అనేది భౌతిక, మేధో అభివృద్ధిలో జాప్యం కలిగించే జన్యు సంబధమైన అసాధరణ స్థితి అని పేర్కొన్నారు. హెచ్ఎం భారతుల శ్రీధర్ పాల్గొన్నారు.

తప్పుదోవ పట్టిస్తే.. సస్పెండ్ చేస్తాం

అమర్తలూరు(వేమూరు): వైఎస్సార్ జగనన్న కాలనీ లబ్ధిదారులకు గృహ నిర్మాణాల కోసం వైఎస్సార్ క్రాంతి పథం ద్వారా రుణాలు ఇవ్వకుండా.. ఇచ్చినట్లు నివేదికలు పంపుతున్నారని అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని బాపట్ల డీఆర్డీఏ పీడీ, వేమూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి బొంత అర్జునరావు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్‌కు తప్పుడు నివేదికలిచ్చే అధికారులను సస్పెండ్ చేస్తామని స్పష్టం చేశారు. అమర్తలూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గృహ నిర్మాణాలపై నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ నెల 31 నాటికి విద్యుత్ స్తంభాలు వేసి, ఇళ్లకు విద్యుత్ సరఫరా ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులతో మాట్లాడి కాలనీలకు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లా గృహ నిర్మాణ ప్రాజెక్ట్ అధికారి ప్రసాద్, ఆర్ డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ సీహెచ్ విద్యాసాగర్, బాపట్ల విద్యుత్ శాఖ ఎస్ఈ అంజనేయులు, ఎంపీడీఓ సత్యనారాయణ, చంద్రశేఖర్, సుభాని పాల్గొన్నారు.

ఉత్కంఠగా బార్ అసోసియేషన్ ఎన్నికలు

రేపల్లె రూరల్: బార్ అసోసియేషన్ ఎన్నికలు అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అధికారి గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ వివరాలు వెల్లడించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా కేసన వెంకట గోపాలరావు 72 ఓట్లు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా శ్రీనివాస్ హరికుమార్ 103 ఓట్ల మెజార్టీతో గెలుపొందారన్నారు. నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. గోపాలరావు మాట్లాడుతూ తన గెలుపునకు కృషి చేసిన న్యాయవాదులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

ఇన్సూరెన్స్ నగదు తిరిగి ఇప్పించండి

కొల్లూరు: ఎండీయూ వాహనాల ఇన్సూరెన్స్ నగదు ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పినప్పటికీ.. తమ బ్యాంక్ ఖాతాల నుంచి బ్యాంకర్లు జమ చేసుకున్న నగదు తక్షణం తిరిగి ఇప్పించాలని ఆపరేటర్ల డిమాండ్ చేశారు. మంగళవారం ఎండీయూ ఆపరేటర్లు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎ. శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. పౌర సరఫరాల శాఖ నుంచి అధికారులు బ్యాంక్ మేనేజర్లకు ఇన్సూరెన్స్ నగదు తిరిగి తమ ఖాతాల్లో జమ చేయాలని లేఖలు పంపినప్పటికీ.. నగదు తీసుకోవడం చేయడం తగదని వాపోయారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

–ఎమ్మెల్యే కోన రఘుపతి



లబ్ధిదారులకు వాహనాల తాళాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా మత్స్య పరిశ్రమలో జీవనోపాధిపొందుతున్న లబ్ధిదారులకు ఇన్సులేటెడ్ వాహనాల(4 చక్రాలు)ను ఆయన మంగళవారం పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ద్వారా 40–60% సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి డాక్టర్ సురేష్, సహాయ సంచాలకులు పి.గాలిదేవుడు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కన్నమామిడియ్య, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ కొక్కిలిగడ్డ చెంచయ్య, రవీంద్ర పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

బాపట్లలో గంగా పార్వతి సమేత సోమేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం ఈ నెల 28 నుంచి ఏప్రిల్ 6 వరకు జరుగుతుందని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. ఈ మేరకు ఆహ్వాన శుభ పత్రికను తన నివాసంలో ఆవిష్కరించారు. దేవస్థానం చైర్మన్ కోళ్ళపూడి శివరాం ప్రసాద్, కార్యనిర్వహణాధికారి డి.వెంకటేశ్వర్లు, సభ్యులు వెదురుపర్తి లక్ష్మణమూర్తి, కొత్ర లక్ష్మీనారాయణ, కొటికం సుబ్బారావు గురుస్వామి, తన్నీరు అంకమ్మరావు, ఆవుల నరేష్ పాల్గొన్నారు.

బాపట్ల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

బాపట్ల: నియోజకవర్గ ప్రజలకు ఉగాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని..ఎమ్మెల్యే కోన రఘుపతి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.